శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



# ఆత్మకూరు గడ్డ తెలుగుదేశం పార్టీకి శాశ్వత అడ్డా

- ఘనంగా ఆత్మకూరులో పసుపు పండుగ - మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



**ఆత్మకూరు, మార్చి 29, ప్రభాతవార్త** ఆత్మకూరు గడ్డ తెలుగుదేశం పార్టీకి శాశ్వత అడ్డాగా ఉంటుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ, శంకుస్థాన చేసారు. అనంతరం ఆత్మకూరులో కనీవిని ఎరుగని రీతిలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు గడ్డపై సుస్థిరంగా, శాశ్వతంగా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుదుందన్నారు. తెలుగుదేశం పార్టీలో యువనేత నారా లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇస్తున్నారన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నలుగురు కార్యకర్తల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున మంజూరు చేసిన ఇన్సూరెన్స్ నిధుల పత్రాలను అందించామన్నారు. ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిజం, దోపిడీ, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తుంటే యువనేత లోకేష్ కార్యకర్తల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, పరిశ్రమలు, విద్యారంగాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో పేదల కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం ప్రపంచవ్యాప్తంగా తెలుగోడి సత్తా చాటి, తెలుగు ప్రజల ఖ్యాతిని రెపరెపలాడించిన యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఎన్టీ రామారావు ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలను గౌరవిస్తూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ఆత్మకూరులో పార్టీని అత్యున్నత స్థాయిలో నిలబెట్టామని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఎప్పుడూ లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఆత్మకూరు నాలుగు లైన్ల బైపాస్ రహదారిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేయడం మనసుకు సంతృప్తికరంగా ఉందన్నారు. త్వరలోనే అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు కూడా భూమి పూజ చేస్తామన్నారు. ఇక్కడే రెండు ఎకరాల స్థలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామని అన్నారు. సరస్వతీ నిలయంగా ఆత్మకూరులో విద్యాలయాలు, క్రీడాలయాలకు నిలయంగా, భావితరాలకు స్ఫూర్తినిచ్చే అమరజీవి పొట్టి శ్రీరాములు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాల ఏర్పాటుతో ఆత్మకూరు బైపాస్ రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఒకే ఒక్క పిలుపుతో ఏకమై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా విచ్చేసి విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 29, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం. ఏపి.జీవోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పార్టీ గుర్తించిన తొమ్మిది మంది కార్యకర్తలను సన్మానించిన

మంత్రి నారాయణ



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శ్రమించిన తొమ్మిది మంది క్రియాశీలక సభ్యులను గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ వేదికపై ప్రత్యేకంగా సన్మానించారు. పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ, మెంబర్‌షిప్ డ్రైవ్, సుపరిపాలన, ఐటీడీపీ యాప్ వంటి కార్యక్రమాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన మామిడాల మధు, కపిర శ్రీనివాసులు, కాకర్ల తిరుమలరావు, పొత్తూరి శైలజ, మమేష్, కలివేటి రవి, ఎగుటూరి సతీష్, తురిమెర్ల పెంచలయ్య, ఐటీడీపీ నుండి సుధాకర్‌బాబును నిబద్ధతను రాష్ట్ర పార్టీ ప్రత్యేకంగా గుర్తించింది ని, వీరి అంకితభావాన్ని కొనియాడుతూ మంత్రి నారాయణ స్వయంగా వారిని గౌరవించడం విశేషం. క్రమ శిక్షణతో పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, ఈ తొమ్మిది మంది కృషి మిగతా వారందరికి ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తూ పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేస్తామని సన్మాన గ్రహీతలతో పాటు పార్టీ కార్యకర్తలు, నేతలతో ప్రతిజ్ఞ చేయించారు.

# టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో మట్టం శ్రావణి రెడ్డి

- సీఎంతో కలిసి పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనడం సంతోషం





**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త** టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తిరుపతి పార్లమెంట్ జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు తో కలిసి పాల్గొన్నడం సంతోషంగా ఉందన్నారు. పదేళ్ళు పార్టీలో కష్టపడినందుకు గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. కష్టపడిన వారికి పార్టీలో ఎన్నాడు గుర్తింపు ఉంటుందని ఆమె తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నేను ఈరోజు స్థాయిలో ఉండడానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ సహకారం మరువలేనిదన్నారు. ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడుకి, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ధ్వజస్థంభ సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వానపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-విద్య :** ఏప్రిల్ 2న నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహించనున్న అమ్మవారి ఆలయ బంగారు తాపడం ధ్వజస్థంబ సంప్రోక్షణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆవిష్కరించారు. తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్, ఆలయ ఆఓ కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు ఆదివారం స్థానిక మినీబైపాస్‌లోని కోవూరుఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు ఎమ్మెల్యేకి అమ్మవారి చీర, గాజులు, పువ్వులు అందించి ఆశీర్వవచనం గావించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతు ఎంతో చరిత్ర కలిగిన రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధిపనుల్లో భాగస్వాములం అవ్వటం సంతోషంగా ఉందని, భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలని కోరారు. సహాయ కమిషనర్ కోవూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు ఏప్రిల్2న ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్యప్రోక్షణ, రక్షావిధి, వాస్తుపూజ, వాస్తుహోమం, వాస్తుబలి, వాస్తుపర్యగ్నికరణ, ప్రధాన కలశవాహన, కళాహోమములు, ప్రాణప్రతిష్ట, సంప్రోక్షణ పూర్ణాహుతి, అమ్మవారికి శ్రీవిద్య సంపుటీకరణ, లలితాహోమం,నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు ఉహయ కర్తలుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు వ్యవహరిస్తారని అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి తరించాలని ఆయన కోరారు. ఆలయ చైర్మన్ ఏలూరు శిరీష,ధర్మకర్తల మండలి సభ్యులు నరేష్, జమున, దోరబాబు, నాగమణి, తేజ, రాధాకుమారి, ఆలయ ప్రధాన అర్చకులు సురావర్జుల రఘురామమూర్తి ,అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు నిత్యం పూజించే శ్రీరాముని సాక్షిగా చెబుతున్న

## నాపై వచ్చిన ఆరోపణలు, వేసిన నిందలు ఒట్టి అపోహలు, కట్టుకథలు

బీద మస్తాన్ రావు, రాజ్యసభ సభ్యులు



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం :** కారైకల్ బోట్ల వ్యవహారంలో నా పాత్ర 50 కాదు ఒక్క శాతం ఉన్నా రాజ్యసభ పదవికి రాజీనామా చేస్తాను. కమిటీ రిపోర్ట్ వచ్చే వరకు ఓపిక పట్టాలని కోరుతున్నా. కారైకల్ బోట్ల విషయంలో నాపై ఊహించని రీతిలో ఆరోపణలు చేయడం, నిందలు వేయడం బాధిస్తోంది, త్వరలోనే ఈ ఘటన తాలూకు సూత్రధారులెవరో తేలుతుంది.జువ్వల దిన్నెకు వచ్చిన నారా లోకేష్ నన్ను పక్కకు తీసుకెళ్లి బోట్లు విడుదల చేయమని చెప్పారని దుష్ప్రచారం చేశారు, కానీ ఆ సమయంలో నేను పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నానని ప్రజల దృష్టికి తెచ్చాను. ఫోన్ కాల్ డేటా, బ్యాంక్ లావాదేవీలు బయటపెట్టాలని వైసీపీ నేతలు కొత్త నాటకం మొదలెట్టారు, నా నిజాయితీ నిరూపించుకునేందుకు హై లెవెల్ ఎంక్వాయిరీ కమిటీ కి వివరాలు ఇచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. కుట్రపూరితంగా రోజుకొక ఆరోపణ చేస్తూ, దానిపై వివాదాలు సృష్టిస్తూ సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారుల పొట్ట కొడుతున్నారు. మత్స్యకారులు నా కుటుంబ సభ్యులతో సమానం, నేను పుట్టిందే మత్స్యకార ప్రాంతంలో 40 ఏళ్లుగా వారితో నా అనుబంధం విడదీయరానిది.

**బీద మస్తాన్ రావు, రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ**

కారైకల్ (పాండిచ్చేరి) బోట్ల వ్యవహారంలో నాపై రకరకాల వదంతులు రావడం బాధాకరం, బోట్లను నేనే విడిపించినట్టుగా పలువురు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి.చిన్న వయసు నుండే మత్స్యకారులతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. స్థానికంగా ఏ సమస్య వచ్చినా మత్సకారులను సంప్రదించి పరిష్కరిస్తూ ఉంటాను. నా రాజకీయ, వ్యాపార అభివృద్ధికి మత్స్యకారులు పూర్తిస్థాయి అండదండలు అందించారు. వారితో వివాదాలకు పోయే వ్యక్తిని కాదు నేను సర్దుకుని ఒక అడుగు వెనకేసేవాడిని. గ్రామాల్లో చిచ్చు రాజుకుంటే ఏమవుతుందో తండ్రుల కాలం నుంచి ప్రత్యక్షంగా చూస్తున్నాను. రెండవతరం అయిన నేను సోదరులు బీద రవిచంద్రతో కలిసి మత్స్యకార గ్రామాలను వివాదరహితంగా మార్చేందుకు కృషి చేశాను. ఇస్కపల్లి పెద్దకాపు తోటయ్యను బంధించి ప్రశ్నిస్తే రెండు రోజుల పాటు మాట్లాడలేదు, ఆ తర్వాత ఏ ప్రభావానికి లొంగారో విచారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కారైకల్ బోట్ల వివాదం ఈనాటిది కాదు, ఇప్పటికిప్పుడు పుట్టింది కాదు గత 40 ఏళ్లుగా మత్స్యకారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. చిన్న బోట్లతో వచ్చే తమిళనాడు జాలర్లతో మత్స్యకారులకు పెద్ద ఇబ్బంది లేదు, ఇక్కడి మత్స్యసంపద కోసం కారైకల్ (పాండిచ్చేరి) పెద్ద బోట్లు చేస్తున్న వేటతోనే వివాదాలు ఏర్పడుతున్నాయి ఇటీవల 4 కారైకల్ బోట్లను స్వాధీనపరచుకున్న మత్స్యకారులు తమ సమస్యకు శాశ్వత పరిష్కారం వెతుక్కోవాలని, ఇందులో అధికారయంత్రాంగం, ఏ రాజకీయ పార్టీ జోక్యం లేకుండా చూసుకోవాలని తీర్మానం చేసుకున్నారు. కారైకల్ బోట్ల వివాదం, తీర్మానం పై నన్ను ఎవరూ సంప్రదించలేదు. 164 గ్రామాల మత్స్యకారులు తీసుకున్న తీర్మానంలో నేను జోక్యం చేసుకోలేదు, కనీసం ఫోన్ లో కూడా మాట్లాడలేదు.పట్టుబడిన కారైకల్ బోట్ల పై స్థానిక పోలీస్ స్టేషన్ లో రెండు ఎఫ్.ఐ.ఆర్.లు కూడా నమోదై ఉన్నాయి. బోట్లకు ముగ్గురు పోలీసుల కాపలాతో పాటు ముగ్గురు కాపులకు రక్షణ బాధ్యతలు ఇచ్చారు. నా వ్యాపారాలు తమిళనాడులో ఉన్నాయని, ఆ పరిచయాలతో తమిళనాడు సీఎం స్టాలిన్ నన్ను పిలిచి ఎన్నికల సందర్భంగా బోట్లు త్వరగా విడిపించాలని కోరినట్టు దుష్ప్రచారం చేస్తున్నారు సీఎం స్టాలిన్ తో నాకు 30 ఏళ్లుగా పరిచయం ఉంది.బోట్ల వ్యవహారంలో అవసరమైతే ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడే స్వేచ్ఛ వారికి ఉంది, నా సాయం కోరే పరిస్థితిలో స్టాలిన్ లేరు. బోట్లు విడుదల చేయాలని స్టాలిన్ నన్ను కోరినట్టు, నారా లోకేష్ నన్ను పక్కకు పిలిచి చెప్పినట్టు, ఆ రోజే కాపు పెద్దలకు తలా పదిలక్షలు ఇచ్చి బోట్లు విడుదల చేసినట్టు ప్రతిపక్ష నేతలు కట్టుకథ ప్రచారం చేస్తున్నారు. ఆరు నెలలుగా ఆగిన బోట్ల ఇంజిన్ లు సముద్ర గాలికి తుప్పుపట్టిపోతాయి. ఆరోజుకి ఆరోజు స్టార్ట్ చేసుకుని పక్క రాష్ట్రానికి తరలిపోయే పరిస్థితి ఉండదు. బోట్ ఓనర్లు కావలి లాడ్జిల్లో బస చేసి కొన్ని నెలలుగా రిపేర్లు చేసుకున్నారు. బోటు కదిల్చేందుకు వేల లీటర్ల డీజిల్ (ఒక్కో బోట్‌కు 1500 లీటర్లు) అవసరం ఉంది. ఇంత పెద్ద ఎత్తున డీజిల్ ఎలా తరలించారన్నది విచారించాలి. ఇప్పుడు ఏర్పడిన సమస్య 164 గ్రామాలు, ఐదు జిల్లాలు మూడు రాష్ట్రాలకు సంబంధించినది. అంతరాష్ట్ర వివాదమైన దీనికి శాశ్వత పరిష్కారం కావాలని నెల్లూరుకు విచ్చేస్తున్న సీఎం ని కోరుతాను. నిజా నిజాలు నిగ్గు తేల్చేందుకు ఏర్పాటు చేయనున్న హై లెవెల్ ఎంక్వయిరీ కమిషన్ లో మత్స్యకారుల పెద్దలను సభ్యులుగా పెట్టి సూత్రధారులు ఎవరో తేల్చాలని, ఇలాంటి వివాదం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# తెలుగువాడి ఆత్మగౌరవం" నినాదంతో 44ఏళ్ల క్రితం ఆవిర్భవించింది తెలుగుదేశం పార్టీ



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం :** నాటికి, నేటికి, ఏనాటికి తెలుగుప్రజల గుండెల్లో చెక్కు చెదరని రూపం, చరిత్ర అన్న ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీని స్థాపించి భారతదేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన, అట్టడుగు వర్గాలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచిన నాయకుడు అన్న ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా చంద్రబాబు సాగిపోతున్నారు, తాత, తండ్రి బాటలో యువనేత నారా లోకేష్ అడుగులు వేస్తున్నారు. ఎన్టీఆర్‌ను స్మరించుకుంటూ, తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ను మననం చేసుకుంటూ వాడవాడలా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. బీద రవిచంద్ర శాసనమండలి సభ్యులు నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తాళ్లపాక రమేష్ రెడ్డి అధ్యక్షతన టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండా ను నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బీదరవిచంద్ర ఆవిష్కరించారు. **బీద రవిచంద్ర మాట్లాడుతూ....** 44 సంవత్సరాల క్రితం భారతదేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించిన దినం, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 29, 1982. తెలుగువాడి ఆత్మగౌరవం కోసం, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదంతో, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ అందాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్రప్రదేశ్ లోనేకాదు,భారతదేశ రాజకీయాల్లోనే పెను మార్పులు సృష్టించిన మహనీయుడు, దైవాంశసంభూతుడు అన్న ఎన్టీఆర్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బడుగు, బలహీన వర్గాలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచిన నాయకుడు అన్న ఎన్టీఆర్ రాజకీయమంటే ఊహలకు కూడా అందనటువంటి కుటుంబాలకు, వర్గాలకు, విద్యావంతులకు, సమాజంలో అట్టడుగుస్థాయిలో ఉన్నవారికి అవకాశాలు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్. సామాన్యులను శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా, జడ్పీ చైర్మన్లుగా తీర్చిదిద్ది అనేక పదవులు, అవకాశాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. దళితుల కోసం ఎస్సీ కమిషన్, ఎస్సీ కార్పొరేషన్, బీసీలకు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీలకు మైనార్టీ కార్పొరేషన్ లు ఏర్పాటుచేసి చేయూత అందించారు ఎన్టీఆర్. మహిళల కొరకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేశారు అన్న ఎన్టీఆర్. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించి వారి గుండెల్లో "అన్నగా" చిరస్థాయిగా నిలిచిపోయారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డలకు ఉన్నత విద్యను అందించేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలను మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ ది. రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అందించి తెలుగు ప్రజల గుండెల్లో చెక్కుచెదరని ముద్ర వేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారు. తాత, తండ్రి బాటలో యువనేత నారా లోకేష్ సాగిపోతున్నారు. తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేసేందుకు, ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు నారా లోకేష్ శ్రమిస్తున్నారు. కార్యకర్తల సంక్షేమంను బాధ్యత గా చేపట్టారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని, అన్న ఎన్టీఆర్ ని స్మరించుకుంటూ పార్టీ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి అండగా నిలవాలి. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మేకపాటి శాంతకుమారి, దర్శి హరికృష్ణ, ఉప్పు భాస్కర్, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో పర్యటించనున్న మంత్రి నాదెండ్ల



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-విద్య :** నేడు (సోమవారం) జిల్లాలో రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖ మంత్రి, జనసేన పార్టీ పిఏసీచైర్మన్ నాదెండ్ల మనోహర్ జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారంరాత్రి నెల్లూరు నగరానికి చేరుకున్న మంత్రి నాదెండ్లకి జనసేన నేతలు, కార్యకర్తలుపెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కాగా సోమవారం ఆయన జిల్లాలోని కోవూరు , సర్వేపల్లి నియోజకవర్గాల్లో పర్యటించి రైతులతో మాట్లాడనున్నారు. అలాగే శాఖ తరపున జిల్లాలో జరుగుతున్న ధాన్యంకొనుగోళ్లు, రైతులకు నగదు చెల్లింపు తదితర అంశాలను రైతులతో మాట్లాడి తెలుసుకోనున్నారు. అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న సమీక్షా సామావేశంలో పాల్గొంటారు. అనంతరం విజయవాడకు పయనమౌతారు.

# కండలేరులో 46.740 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మార్చి 29, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయానికి 46.740 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 200 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 200 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 670 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1070 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# సిటీలో గర్జించిన పసుపు జెండా

- మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు

- తెలుగు తమ్ముళ్ళతో కిటకిటలాడిన మంత్రి క్యాంపు కార్యాలయం



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలన, సీల్డ్ కవర్ సీఎంల సంస్కృతికి వ్యతిరేకంగా 1982లో టీడీపీ ఆవిర్భవించిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్‌ని మట్టికరిపించి అధికారం చేపట్టిన మహా నేత స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. అదే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐదేళ్ల జగన్ అరాచక పాలనతో విసిగిపోయిన జనంకి ప్రజారంజక పాలన అందిస్తూ అన్ని వర్గాల మన్నన పొందుతున్నారన్నారు. ఆదివారం నెల్లూరులోని గోమతి నగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు కార్యకర్తలతో కలిసి మంత్రి నారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి నేతలతో కలిసి నివాళులర్పించారు. పార్టీకి విస్తృత సేవలందించిన 9 మంది కార్యకర్తలను సన్మానించి అభినందనలు తెలిపారు. సిద్ధాంతాలను ఆచరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక పాలన, సీల్డ్ కవర్ సీఎంల సంస్కృతికి వ్యతిరేకంగా ఆత్మగౌరవ నినాదంతో 1982లో తెలుగుదేశం పార్టీని స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించారన్నారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి 201 స్థానాల్లో ఘన విజయం సాధించిన మహానేత రామారావుని గుర్తు చేశారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని విశ్వసించిన ఎన్టీఆర్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన సంక్షేమ పథకాల ఆరాధ్యుడుగా చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. మహిళకు ఆస్తిలో సగ భాగం, చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలి వ్యవస్థతో ప్రజా పరిపాలన తెచ్చారని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ ఉండాలని సంకల్పించిన పక్కా ఇంటికి ప్రణాళిక రూపొందించిన మొట్టమొదటి నేత ఎన్టీఆరే అన్నారు. అదే స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని, దానికి కొనసాగింపుగానే 7 లక్షల టిడ్కో ఇళ్లకు 2014 లోనే శ్రీకారం చుట్టారన్నారు. జగన్ ప్రభుత్వం రెండు లక్షలా అరవై వేలకు కుదించేసిందని, వాటిని కూడా అసంపూర్తిగా వదిలేసి, డబ్బులు కట్టిన పేదలను నట్టేట ముంచిందని ఆరోపించారు. తాజాగా టిడ్కో ఇళ్ల కోసం సీఎం 4400 కోట్లు కేటాయించారని జూన్ కల్లా ఇళ్లను పూర్తి చేసి అర్హులైన అక్క చెల్లమ్మలకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్ధ, దుర్మార్గ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిదారుణంగా తయారైందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోయాయన్నారు. పెట్టుబడులు రాబట్టేందుకు సీఎం చంద్రబాబు, యువనేత లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో మంచి పరిశ్రమ నెలకొల్పుతామని, ఆమంచర్లలో కూడా మరో పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని మరో సారి స్పష్టం చేశారు. కష్టపడ్డ వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని, నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని కార్యకర్తల కోసం ఏడాదికి నా సంక్షేమ నిధి నుంచి పది కోట్లు వెచ్చిస్తున్నానన్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నానని, అందరి సహకారంతో నెల్లూరుని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ వంటి దార్శనిక నేతతో కలిసి పని చేయడం తన అదృష్టమన్నారు. పార్టీ బలోపేతం కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారాయణ చేస్తున్న కృషి అజరామరమని కొనియాడారు. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు నెల్లూరు సిటీ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అహర్నిశలు పాటుపడుతున్నారని ప్రశంసించారు. మంత్రి నేతృత్వంలో నగరాభివృద్ధిలో భాగంగా నెక్లెస్ రోడ్ నిర్మాణానికి, విస్తరణకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అందరం సమిష్టిగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని, మంత్రి నారాయణ ఆశయాలకు అనుగుణంగా నెల్లూరును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, కార్పొరేటర్లు, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రెసిడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# కులం చూడలేదురాజకీయం అసలే చేయలేదు

## మానవత్వం చాటిన మంత్రి

పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకున్న మంత్రి నారాయణ

17 ఏళ్లుగా ప్రత్యర్థి పంచన ఉన్నా ఆపదలో ఉన్నాడని ఆపన్నహస్తం

రాజకీయాలకు అతీతంగా మానవత్వం



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం :** వైసీపీ మాజీ మంత్రి డ్రైవర్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం గోమతి నగర్ క్యాంప్ కార్యాలయం వేదికగా తన మంచితనాన్ని చాటుకొన్నారు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ.మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వద్ద సుమారు 17 ఏళ్లుగా నమ్మకమైన డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులుకు, ఆయన రాజకీయ నేపథ్యాన్ని చూడకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కును అందజేశారు. శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం కోసం అర్థించగా, అతను వైసీపీ ముఖ్య నేత అనుచరుడని తెలిసినప్పటికీ, మంత్రి నారాయణ స్పందించి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మా ప్రభుత్వంలో కులం, మతం, రాజకీయం చూడమని.. కేవలం పేదరికాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకుని అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని స్పష్టం చేసారు.

# ప్రజల మెప్పు పొందితేనే గెలుపు సాధ్యమవుతుంది

ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త :** ప్రజల మెప్పు పొందితేనే గెలుపు సాధ్యమవుతుందని ప్రజాసేవే నిజమైన రాజకీయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించి అనంతరం టిడిపి జెండావిష్కరణ చేశారు. పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే జెండావిష్కరణ చేసి ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

**ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ**



గ్రామంలో, వార్డుల్లో టిడిపి పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేయడం జరిగిందనానఉ. పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో టిడిపి నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గత పాలనలోని విధ్వంసాన్ని, ప్రస్తుత అభివృద్ధిని వివరించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకంచేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పార్టీకి సేవలు అందించిన సీనియర్ నాయకులను సత్కరించారు. పార్టీలో ఐక్యత అత్యంత కీలకమని కొనియాడారు. ఎవరి వల్ల పార్టీ ఎదుగుదల ఆగదని, పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. క్రమశిక్షణకు మారుపేరు టిడిపి వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారకరామారావు అని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ ఏకైక పార్టీగా పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంల రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి జరుగుతూనే ఉందన్నారు. 76ఏళ్ళ వయస్సులో కూడా ఆయన అభివృద్ధిపై చూపిస్తున్న తపన ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. గత ఐదేళ్ళలో రాష్ట్రం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను గుర్తుచేస్తూ ఆ పరిస్థితుల నుంచి బయట పడాలన్నారు. నాయకత్వంపై విశ్వాసం ఉంచి క్రమశిక్షణతో పనిచేస్తే ప్రతి కార్యకర్తకు గుర్తింపు తప్పకుండా లభిస్తుందని అన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలాంటివారిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి తమ ప్రాంతాన్ని అభివృద్ధిచేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వెంకటాచలం మార్చ్ 29 (ప్రభాతవార్త** :వెంకటాచలం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ జెండా కార్యక్రమం నిర్వహించారు. గుడ్లూరు వారి పాలెం లో ఈపూరు మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పార్టీ జెండా కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారుకార్యక్రమంలో ఉదయం నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పేద మధ్యతరగతి వర్గాల వారి కోసం చంద్రబాబు నాయుడు,లోకేష్, అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముంగర దశయ్య, పద్మనాభరెడ్డి, చిట్టిబాబు, అద్దంకి శేషయ్య తదితరులు పాల్గొన్నారు

## 26వ వార్డులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**కావలి, మార్చి 29 (ప్రభాతవార్త** : పట్టణంలోని 26వ వార్డులో వార్డు అధ్యక్షులు వల్లూరు మహేష్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంబగా టిడిపి జెండాను ఎగురవేసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అమర రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర పాల్గొని పార్టీ తొప్పతనాన్ని, స్వర్గీయ ఎన్‌టిఆర్ పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, ప్రస్తుత సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంల నడిపిస్తున్న తీరుపై వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత




**కావలి, మార్చి 29 (ప్రభాతవార్త** : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. పట్టణంలోని రవి నర్సింగ్‌హోమ్‌లో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణ ప్రస్తుత సామాజిక పరిణామాలపై చర్చించి పలు కీలక తీర్మణాలను ఆమోదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నుండి పర్యావరణాన్ని కాపడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. పట్టణ ప్రజల్లో అవగాహన కల్పించేదుకు ప్లాస్టిక్ రహిత దిశగా అడుగులు వేయడానికి ఉచితంగా గుడ్డ బ్యాగులను పంపిణీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బారామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.కళ్యాణి, పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, కె.హరినారపరెడ్డి, కార్యదర్శి సి.శారద, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు, విద్యాదాత డిఆర్



**కావలి, మార్చి 29 (ప్రభాతవార్త** : డిఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని కార్యాలయంలో ఆదివారం విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ డిఆర్ పేరు మీద 60మంది నిరుపేద వృద్దులకు రూ.70వేల విలువ గల పదికేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. సేవా సమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ డిఆర్ గొప్ప దార్శనీకుడు, నైతిక విలువలకు మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శమని, లక్షలాది మంది విద్యార్థులు జీవితాల్లో వెలుగు నింపిన విద్యాదాత అని కొనియాడారు. డిఆర్ మార్గంలో ఆయన ఆశాయలు, కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద వృద్దులను ఆదుకొంటున్న విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్‌రెడ్డి, విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ దొడ్ల విద్యాదరకుమార్‌రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంల సేవాసమితి సభ్యులు నల్లూరు రామక్రిష్ణ, సతీష్‌సింగ్ పాల్గొన్నారు.

## రక్తదానం మానవత్వానికి ప్రతీక




**కావలి, మార్చి 29 (ప్రభాతవార్త** : స్వచ్ఛంద రక్తదానం మానవత్వానికి ప్రతీక అని కలాం ట్రస్ట్ అధ్యఓఉలు పేరూరి వెంకట సాయితేజ పేర్కొన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 63మంది యువకులు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా సాయితేజ మాట్లాడుతూ తాము చేసిన విజ్ఞప్తిని మన్నించి పట్టణ యువకులు ఈ వేసవి ఎండలో రక్తదానం చేశారని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులు ప్రసవించే తల్లులు వివిధ రోగ పీడితులు, తలసేమియా బాధితచిన్నారులకు సకాలంలో రక్తం అందకపోతే వారి ప్రాణాలకు ముప్పు ఉంటుందని అందువేత రక్తకేంద్రాల్లో రక్త నిల్వలు ఎల్లప్పుడు పుష్కలంగా ఉండాల్సిన బాధ్యత యువతదే అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన రక్తదాతలకు, శిబిర నిర్వాహణకు సహకరించిన వాలంటీర్లు, సంసథ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవిప్రకాశ్, వైస్ ఛైర్మెన్ కె.హరినారాయణరెడ్డి, కమిటీ సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, కార్యదర్శి బి.ఎస్.ప్రసాద్ పాల్గొని రక్తదాతలను ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. కలం ట్రస్ట్ సభ్యులు ఓ.మనోహర్, కె.కళ్యాణ్, బి.అనిల్‌కుమార్, కె.లోకేష్,ఎస్.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో తరగతి చదువుతున్న గిరిజన చిన్నారి చెరువులో పడి మృతి

**వెంకటాచలం మార్చి 29 (ప్రభాతవార్త)** : మూడో తరగతి చదువుతున్న గిరిజన చిన్నారి మానికల స్వాతిక తిక్కవరపాడు ఊరు సమీపంలో ఉన్న కొన చెరువులో పడి ఆదివారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు చెరువు సమీపంలో మామిడి చెట్టు ఉండడంతో మామిడికాయలు కోసేనందుకు చెట్టు వద్దకు నలుగురు గిరిజనులు పిల్లలు వెళ్లారు. చెరువులో గ్రామాలు తీసి లోతుగా గుంటలు ఉండడంతో చిన్నారులకు తెలియక ఇద్దరు చిన్నారులు చెరువులో దిగగా స్వాతిక చెరువులో గ్రావెల్ గుంటలు లోతుగా ఉండటంతో నీటిలో మునిగిపోయింది. వెంటనే అక్కడ ఉన్న ముగ్గురు చిన్నారులు కేకలు వేస్తూ అరుస్తూ పరుగులు తీశారు. అయితే వెళ్ళన్న వారు గుర్తించి విషయం తెలుసుకుని అక్కడికి వెళ్లడంతో అప్పటికే చిన్నారి మృతి చెందింది.. అప్పటివరకు అందరితో కలిసి మెలిసి జరిగిన చిన్నారి చెరువుపడి మృతి చెందిన సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు బాధకులు కుటుంబ కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రావెల్ గుంతల కారణంగా చిన్నారుల మృతి చెందుతున్నారని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు



**నెల్లూరు క్రైమ్, మార్చి 29, (ప్రభాతవార్త):** వింజమూరులో ఏప్రిల్ ఒకటవ తేదీ జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఆదివారం జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల పోలీస్ అధికారులతో కలిసి టీడీపీ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో బందోబస్త్, భద్రతా ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగిన సమయం నుండి తిరిగి టేక్ ఆఫ్ అయ్యే వరకు బందోబస్త్ విధుల్లో నియమించబడిన ప్రతి అధికారి తనకు కేటాయించిన సెక్టార్ వారీగా బాధ్యతలను సమగ్రంగా నిర్వహించాల్సిందిగా ఆమె సూచించారు. మ్యాప్ ప్రకారం సెక్టార్ వారీగా అధికారుల బాధ్యతలను సమీక్షించారు. వీవీఐపీ భద్రతకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు, అలాగే అనుకోని సంఘటనలు సంభవించిన పక్షంలో తక్షణ స్పందన కోసం సిద్ధం చేసిన కాంటింజెన్సీ ప్లాన్ వంటి అంశాలను విపులంగా సమీక్షించారు. హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, సభ ప్రాంగణం, వీవీపీ గ్యాలరీల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు, పబ్లిక్ యాక్సెస్ కంట్రోల్ వంటి అంశాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్త్ ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, ఎస్.బి డీఎస్పీ, కావలి రూరల్, ఆత్మకూరు ఎస్‌డీపీఓలు, డీఎస్పీలు (ఏఆర్), విమెన్ పీఎస్, హోమ్ గార్డ్ యూనిట్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## దాడి కేసులో ట్రాన్స్ జెండర్ల అరెస్ట్

**నెల్లూరు క్రైమ్, మార్చి 29, (ప్రభాతవార్త):** ఈ నెల 26వ తేదీ రెండు ట్రాన్స్ జెండర్ గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణ కేసులో ముద్దాయిలను చిన్న బజారు పోలీసులు అరెస్టు చేశారు. పేర్నాటి కావ్య, వేమ వైష్ణవి, గంటోటి వాణి, రాయపు శ్రావ్య, నెల్లూరు మంజు, బత్తిన జానకి, లాసి, పాకాల రేలా, తెరం శెట్టి దివ్య, పింకీ అనే ముద్దాయిలను ఆదివారం అదుపులోకి తీసుకుని న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు.

## ఘనంగా చేజర్లలలో టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**చేజర్ల మార్చి 29 ప్రభాతవార్త** : పేద, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్‌టిఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ సిరాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్బంగా తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకొని 44 సంవత్సరాలలోకి అడుగు పెడుతున్న సందర్బంగా ఆదివారం చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఆవిర్బావ దినోత్సవ వేడులకు మండల కన్వీనర్ షేక్.సిరాజుద్దీన్,ప్రధాన కార్యదర్శి తపలనేని జయంతుల నాయుడు ,తెలుగుదేశం పార్టీ నాయకుల ఆద్వర్యంలో మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దివంగతనేత నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా మండల కన్వీనర్ సిరాజుద్దీన్ మాట్లాడుత తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకోని వచ్చి ఎన్‌టిఆర్ చరిత్ర సృష్టించారన్నారు. కులమత ప్రాంతాయ తత్వాలకు అతీతంగా తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ రూపుదిద్దారని ఆయన కొనియాడారు. తెలుగుదేశం పాలనలోనే అణగారిని వర్గాలకు,కులాలకు రాజకీయంగా సామాజికంగా గుర్తింపు లభించందని బడుగుల బతులకు భాగు పడ్డాయని ప్రశంసించారు. అంతే కాకుండా తూర్పు కంభం పాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీని వాసులునాయుడు,మాజీ సర్పంచ్ కొమ్మి రమేష్‌నాయుడు ఆద్వర్యంలో పార్టీ జెండా ఎగుర వేసి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొలప నాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సినీయం ̄నాయకులు అచ్చాల నారాయణరెడ్డి, అచ్చాల సుబ్బారెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు., పెళ్ళేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు కొమ్మి సిద్దులనాయుడు ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేజర్లలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీనర సారెడ్డి,బూదళ్ళ వీరరాఘవరెడ్డి, సోమవరపు హజరత్తయ్య ఆద్వర్యంలో ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, ప్రాజాప్రతినిధులు గోనుగుంట రాంబాబు, షేక్,మస్తానయ్య, చీర్ల వెంకటేశ్వర్లు, ఏబిసి బాబు,కొమ్మి తిరుపతి నాయులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గోన్నారు.

## పండ్ల మార్కెట్‌కు నూతన శోభ



**నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 29, ప్రభాతవార్త** : ఎటు చూసినా చెత్తాచెదారాలు, అపరిశుభ్రత వాతావరణంలో దుర్గంధ భరితంగా ఉన్న ఈ ప్రాంతం నేడు పూర్తిగా మారిపోయింది. అక్కడ ఉన్న షాపులకు మరమ్మత్తులు, నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లోరింగ్, విద్యుద్దీపాలతో కళకళలాడుతోంది. అదీ ఎక్కడో కాదు, అదే నెల్లూరు మద్రాసు బస్టాండ్ వద్ద నున్న ఏసీ కూరగాయాల మార్కెట్ సమీపంలోని పండ్ల మార్కెట్ సముదాయం. గత ఐదేళ్ల క్రితం ఈ మార్కెట్ అభివృద్ధికి బీజం పడింది. అయినా కార్యరూపం దాల్చలేదు. నెల్లూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎం.శ్రీనివాసులు తన మనోభిష్టం మేరకు ప్రస్తుతం ఈ మార్కెట్ అభివృద్ధికి బీజం పడిందనే చెప్పాలి. ఆయన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టాక ఈ మార్కెట్ అభివృద్ధి విషయమై పలుమార్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో చర్చించి, దాని అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించారు. దీంతో ఈ ప్రాంతంలో 1.45 కోట్లతో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. అక్కడ ఉన్న 126 దుకాణాలు భాగా దెబ్బతిన్నాయి. షట్టర్లు, ఫ్లోరింగ్, రేకులు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులకు టెండర్లు పిలవడంతో పనులు ఊపందుకున్నాయి. 1.01 కోట్లతో 52 దుకాణాలకు షర్ల మరమ్మత్తులు జరుగుతున్నాయి. ఫ్లోరింగ్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ముఖ్యంగా దుకాణాలకు విద్యుత్ మీటర్లు కూడా ఏర్పాటు చేశారు. శిథిలావస్థకు చేరిన రేకులను మార్చడం, దుకాణాల ముందు భాగంలో ఎండ వానల నుంచి ఉపశమనం పొందేందుకు జింక్ రేకులతో మూడు మీటర్ల మేర షెడ్ల ఏర్పాటు జరిగింది. అదే విధంగా మరో 45.5 కోట్లతో సిమెంట్ రోడ్లు, షాపులకు విద్యుత్ దీపాల పనులు కూడా పూర్తి కావచ్చాయి. తాగునీటికి ఆర్వో ప్లాంట్, ప్రధాన ద్వారం పనులు పూర్తి కావాల్సి ఉంది. – అందరి కృషితోనే వేగంగా అభివృద్ధి పనులు: ఎం.శ్రీనివాసులు, మార్కెటింగ్ శాఖ ఉన్నత శ్రేణి కార్యదర్శి పండ్ల మార్కెట్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ మనుబోలు శ్రీధర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు సహకారంతోనే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. దీంతోనే అపరిశుభ్రంగా ఉన్న మార్కెట్ సముదాయాన్ని త్వరగా బాగు చేసుకోగలుగుతున్నాం. సీసీ రోడ్లు, దుకాణాల ఫ్లోరింగ్, షాపుల ముందు భాగంలో జింక్ రేకుల ఏర్పాటు, ముఖ్యంగా విద్యుత్ సదుపాయం కల్పించడంతో పండ్ల మార్కెట్ రూపు రేఖలు మారిపోయాయి. త్వరలో మార్కెట్‌ను ప్రారంభించనున్నాం.

## పేకాటస్థావరాలపై పోలీసులు దాడి

**– ఆరుగురు అరెస్టు, రూ. 12 వేలు నగదు స్వాధీనం**



**పొదలకూరు, మార్చి 29, (ప్రభాతవార్త** : మండలంలోని నందివాయి అటవి ప్రాంతంలో పేకాటస్థావరాలపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద వున్న 12 వేల రూపాయిల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ హానీఫ్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదూరులో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**తోటపల్లి గూడూరు, మార్చి 29, (ప్రభాతవార్త:** మండలంలోని ఈదూరు గ్రామంలో ఆదివారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. స్థానిక నేతలు నీటి సంఘ అధ్యక్షులు ఈదూరు బాబు నాయుడు, అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా అనిల్ చౌదరి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కూడు గుడ్డ గూడు అనే నినాదంతో గ్రామీణాభివృద్ధికి పునాది వేసిందన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.పార్టీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ, సామాన్య ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావి రవి నాయుడు, రావూరు రమేష్ రెడ్డి, మనోహర్ గౌడ్, సన్నారెడ్డి సురేష్ రెడ్డి, రమణారెడ్డి, చిల్లకూరు రమణారెడ్డి, కోదూరు శ్రీనివాసరెడ్డి, బిజెపి నాయకులు అగస్త్రెడ్డి దయాకర్ రెడ్డి,మోచర్ల రమేష్, ఒగ్గు హరి, వెంకట శేషయ్య, కోదూరు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమణయ్య నాయుడు, రావి రవీంద్ర బాబు నాయుడు, మధ్యన గోపాల్ నాయుడు, శ్రీనివాసులు చౌదరి, రావి భూపేందర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎన్నిలక ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చండి



**నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 29, (ప్రభాతవార్త** : నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో శ్రామిక మహిళా జిల్లా సమన్వయ కమిటీ సదస్సు జరిగింది. ఎల్‌వీ శేషమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తొమ్మిది రంగాలలో పని చేస్తున్న శ్రామిక మహిళలు పాల్గొన్నారు. దుగ్గిరాల అన్నపూర్ణమ్మ శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందున్నప్పటికి పని ఒత్తిడి, రాజకీయ వేదింపులు, లైంగిక వేదింపులు అధికంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళల పట్ల చేస్తున్న చట్టాలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. స్కీం వర్కర్లు దశల వారీగా ఆందోళన చేస్తున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు సక్రమంగా చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు తదితర రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పని చేస్తున్నప్పటికి సమాన వేతనం రావడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, ఎస్.మధుసూదనమ్మ, సుజాతమ్మ, సంపూర్ణమ్మ, టీవీ ప్రసాద్, ప్రభావతి, మేరీ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కలిగిరి, మార్చి29ప్రభాతవార్త** : కలిగిరి మండలం, తూర్పు దూబగుంటలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందినట్లు తెలిసింది. తూర్పు దూబగంటకు చెందిన వద్దినేని శ్రీనివాసులు (56), అనే వ్యక్తి కరెంటు పనులు చేసుకుంటున్న సందర్భంలో సింగిల్ ఫెస్ ట్రాన్స్‌పారంకి ఎల్‌సీ తీసుకున్నాడని కరెంటు లేదన్న ఉద్దేశంతో త్రీఫేస్ ట్రాన్స్‌పార్మర్ వైర్లు సరి చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయారన్నారు. గ్రామస్తులు వెంటనే 108కి పోన్ చేయగా 108లో గాయపడిన వ్యక్తిని కలిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యాధికారి బిజ్జం గీతా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.

## బెట్టింగ్ ఉబిలో పడొద్దు.. జీవితాలు నాశనం చేసుకోవద్దు



**నెల్లూరు క్రైం, మార్చి 29, ప్రభాతవార్త:** బెట్టింగ్ అనే వ్యసనం పెనుభూతం లాంటిదని, ఆ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని జిల్లా యువతకు ఎస్పీ అజిత వేజెండ్ల విజ్ఞప్తితో కూడిన హెచ్చరిక చేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. బెట్టింగ్‌లకు బానిస అయితే జీవితం అంధకారమేనని తెలిపారు. గతంలో క్రికెట్ బెట్టింగ్‌లో ఇన్వాల్వ్ అయిన బెట్టింగ్ రాయుళ్ళు కౌన్సిలింగ్ మొదలు పెట్టినట్లు చెప్పారు. ఐపిఎల్ సీజన్ మొదలు ఆయన సందర్భంగా నెల్లూరు జిల్లా పరిధిలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ గురించి యువతకు కీలక హెచ్చరిక జారీ చేశారు. బెట్టింగ్‌కు బానిసలై కొంత మంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. క్రికెట్ కేవలం వినోదం కోసం చూడాలి అని హితవు పలికారు. ప్రత్యేకంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువకులు ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొని ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. బెట్టింగ్ అనేది కేవలం ఆర్థిక నష్టం మాత్రమే కాకుండా కుటుంబం మొత్తాన్ని ప్రభావిత పరుస్తూ ఆశాంతికి గురి చేస్తుందని, వ్యక్తుల ఆర్థిక స్థితిని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అప్పులపాలు అయ్యే పరిస్థితులు ఏర్పడి జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం బెట్టింగ్ మరియు బెట్టింగ్ రిలేటెడ్ గేమింగ్ యాప్‌లు నిషేధం చేసినప్పటికి, పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, కొంతమంది సోషల్ మీడియా వేదికలైన టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా అక్రమ బెట్టింగ్ కొనసాగిస్తున్నారని గుర్తించామన్నారు. బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై పోలీస్ శాఖ నిఘా మరింత కట్టుదిట్టం చేసినట్లు తెలిపారు. అనుమానాస్పద బెట్టింగ్ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, యువత సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌ల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించి, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలన్నారు. ఈ నెల 3వ తేదిన వరల్డ్ కప్ జరుగుతున్న సమయంలో అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ రాకెట్ చేధించి రూ.89 లక్షలు ఆన్ లైన్ సీజింగ్‌తో పాటు రూ.35 లక్షలు రికవరీ, ముగ్గురు బెట్టింగ్ రాయుళ్ళు అరెస్ట్ గురించి, గతంలో క్రికెట్ బెట్టింగ్ లో పాల్గొన్న బెట్టింగ్ రాయుళ్ళు కౌన్సిలింగ్ మొదలు పెట్టిన నెల్లూరు పోలీస్ గురించి జిల్లా యస్‌పి ఈ సందర్భంగా ప్రస్తావించారు. జిల్లాలో బెట్టింగ్ భూతంను అంతం చేయాలంటే ప్రజలు, సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బెట్టింగ్ గురించి సమాచారం ఉంటే కాల్ 112 కానీ 9392903413 నెంబర్‌కు కానీ సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**కలువాయి మార్చి 29 ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామరెడ్డి ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్ధానిక బస్టాండ్ సెంటర్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించగా ఎన్‌టిఆర్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎన్.నరసింహులు, పార్టీ బిసి నాయకులు డాక్టర్ పి రాజేష్ మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి సత్తా చాటి తెలుగు ప్రజల ఖ్యాతిని రెపరెప లాడించిన యుగపురుషుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అనికొనియాడారు. " సమాజమే దేవాలయం – ప్రజలదేవుళ్ళు " అన్న నినాదంతో పేదలకోసం ఆవిర్బవించన పార్టీ తెలుగుదేశం అని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్దానం ఎల్లప్పుడు లబిస్తుందని వారు వ్యాఖానించారు.ఎన్‌టిఆర్ స్ధాపించిన తెలుగుదేశం పార్టీ ఆశయాలను సిద్దాంతాలను గౌరవిస్తు పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పార్టీని ముందుకు నడిపిస్తుండగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆద్వర్యంలో నియోజకవర్గాన్ని మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని వారు తెలియజేశారు. అనంతరం అందరికి స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు రాపూరు ఎఎంసి వైస్ ఛైర్మన్ గద్దం కిషోర్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయబాస్కర్‌రెడ్డి, పాలా పిచ్చిరెడ్డి, బిసి నాయకులు హారిబోయిన మల్లికార్జునయ్య,పిడుగు శ్రీనివాసులురెడ్డి,కార్యకర్తలు పాల్గోన్నారు.

## నిజాయితీగా పని చేసే కార్యకర్తలకు టీడీపీలో సముచిత గౌరవం



**వింజమూరు, మార్చి 29, (ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి నాయకుడికి, కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు సముచిత స్థానం లభిస్తుందని వింజమూరు సొసైటీ డైరక్టర్, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయగిరిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయనను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తుగ్యారంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో నాగిరెడ్డి కీలక పాత్ర పోషించారు. నియోజకవర్గంలోనే ఆయన ప్రథమ స్థానంలో నిలిచినందుకు గుర్తింపుగా, ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిలు ఆయనను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారికి అధినాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఈ సన్మానం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎల్‌సీ రమణారెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిఖార్సైన కార్యకర్తలకు గుర్తింపు



**వింజమూరు, మార్చి 29, (ప్రభాతవార్త** : నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ పట్ల అత్యంత నిబద్ధతతో క్రమశిక్షణతో సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్తలను పార్టీ నాయకత్వం గుర్తించడం హర్షణీయమని ఐటీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ రసూల్ పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త, తన తండ్రి షేక్ ఖాజావలిని పార్టీ అధిష్టానం గౌరవించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని తన నివాసానికి షేక్ ఖాజావలిని ఆహ్వానించి, ఆత్మీయ విందు ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు రసూల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడిన నిఖార్సైన కార్యకర్తలకు లోకేష్ అన్న ఇస్తున్న ఈ గౌరవం ప్రతి ఒక్కరిలో ఉత్సాహాన్ని నింపుతోందని ఆయన అన్నారు. ఇలాంటి గుర్తింపులు కార్యకర్తలతో ఆత్మవిశ్వాసాన్ని, గర్వాన్ని పెంచుతాయని, క్రమశిక్షణతో పని చేసే వారికి పార్టీలో ఎప్పుడు సముచిత స్థానం ఉంటుందని ఈ ఘటన నిరూపించిందని కొనియాడారు. తమ కుటుంబాన్ని సాదరంగా ఆహ్వానించి గౌరవించినందుకు పార్టీ అగ్రనాయకత్వానికి నెల్లూరు పార్లమెంట్ ఐటీడీపీ విభాగం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షులు బీదను కలిసిన మాజీ ఎమ్మెల్యే బొల్లినేని



**వింజమూరు, మార్చి 29, (ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్రని, ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఉదయగిరి నియోజకవర్గ రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతంపై కీలక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్తు కార్యచరణపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, పార్టీ ఆదేశాల మేరకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు అభివృద్ధిపై మంత్రి నారాయణ స్పెషల్ ఫోకస్

**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శ్రీకారం చుట్టారు. నగరంలోని 53,54 డివిజన్లో పర్యటించిన ఆయన, కార్పొరేషన్ పాఠశాలలను సందర్శించి అక్కడి విద్యా ప్రమాణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కూడా అంతర్జాతీయ స్థాయి విద్యా సౌకర్యాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుదుకోసం డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ,అత్యాధునిక మౌలిక వసతులను కల్పిస్తున్నామని తెలిపారు. కేవలం విద్యా రంగమే కాకుండా, నగరంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ సమస్యలు మరియు రహదారుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరును రాష్ట్రంలోనే అత్యుత్తమ మోడల్ సిటీఖిగా తీర్చిదిద్ది, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తామని మంత్రి నారాయణ తెలిపారు కమీషనర్ నందన్ ,జిల్లా విద్యాశాఖాధి కారి బాలాజీ రావు ,మేయర్ సుజాతా అశోక్ ,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి ,డివిజన్ నాయకులు జహీర్ ,జమీర్ ,జాకీర్ ,షాహీద్ తదితరులు పాల్గొన్నారు .

## అదుపు తప్పి లారీ కింద పడి వ్యక్తి మృతి



**సైదాపురం, మార్చి 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ సమీపంలో ఉన్న మిక్స్‌డ్ కాలనీ ప్రాంతంలో బైకు అదుపు తప్పి లారీ కింద పడి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి మృతి చెంది మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల వివరాల మేరకు తురిమెర్ల గ్రామం ఎస్టీ కాలనీకి చెందిన పెట్లూరు చెంచురత్నం(43), అలగే యాకసిరి రమణయ్యలు మైనింగ్‌లో విధులు నిర్వహించుకుని కూలి డబ్బులు కోసం సైదాపురంకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఊటుకూరు గ్రామంలోని మిక్స్‌డ్‌కాలనీ దగ్గర చవకలోడ్‌తో సైదాపురం వైపు వెళ్తున్న లారీని ఓవర్‌టెక్ చేసే క్రమంలో అదుపు తప్పి లారీ కింద పడ్డారు. దీంతో చెంచురత్నం అక్కడికక్కడే మృతి చెందడంతో రమణయ్యకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో మృతి చెందిన చెంచురత్నంను పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## జెండాదిబ్బలో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సంగం మార్చి 29 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో టిడిపి నాయ కులు ,కార్యకర్తలు టిడిపి 44 వ ఆవిర్బావ దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు పార్టీ జెండాను ఎగుర వేశారు.ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఆదేశాను సారం గ్రామంలో టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు పర్వతాల వెంకటరత్నం, సంగం మండలం తెలుగుయువత ప్రధానకార్యదర్శి నెల్లూరు పెంచలయ్య, సంగం మండలం సీనియర్ నాయకులు గువ్వాడి వేణుబాలు, కంచర్ల నారాయణనాయుడు ,కంచర్ల నరేష్ నాయుడు , ఎస్‌కె కుద్దుస్, మైనార్టీనాయకులు పఠాన్ పయాజ్, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కోసూరు ఈశ్వరయ్య ,స్కూల్ వైస్ చైర్మన్ మరియు మైనార్టీ నాయకుడు సయ్యద్ సన్నావుల్లా, మండల నాయకులు నెల్లూరు చిన్నా, సూరాయపాళెం పవన్‌కుమార్, తువ్వర సీనయ్య, సీనియర్ నాయకుడు అత్తిపాటి రామచంద్రయ్య, మల్లికార్జున వెంకటయ్య, నరసింహులు, ఎస్‌కె సర్దార్, టిడిపినాయకులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం



**చిల్లకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభి యాన్ కార్యక్రమం స్థానిక చిలకూరులోని రోషన్ కళ్యాణ్ మండపంలో ఆదివారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని ప్రతి మండ లంలో కార్యకర్తను బలోపేతం చేయడానికి బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త పార్టీ కోసం ముందుకెళ్లాలని ఆయన కోరారు. గాలి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అనేక అంశాలు పైన ముఖ్య వక్తలు మాట్లాడారు. పార్టీని బలోపేతం చేయడానికి ఈ ప్రశిక్షణ తరగతులు నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనోజ్ కుమార్, బిందు రెడ్డి, సురేంద్ర రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, శరత్ చంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజనేని రామానాయుడు ట్రస్ట్‌చే పేద విద్యార్థులకు చేయూత



**చిల్లకూరు, మార్చి 29, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు చేయూత అందించడంలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా ముందుంటుందని ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. చిల్లకూరు మండలంలోని తిక్క వరం ప్రాథమిక పాఠశాలకు 50 వేల రూపాయలు వ్యయంతో వారు మెయిన్ గేట్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిద్దలూరు చెంగమ్మ, ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్, ఉపాధ్యాయులు రాజేంద్రారెడ్డి, సిద్దయ్య, సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మట్టల ఆదివారం ర్యాలీ




**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త :** లోక రక్షణ కొరకు ఏసు ప్రభు జన్మించారని సమస్త లోకానికి ప్రేమను పంచి ప్రజలందరినీ కాపాడుతూ ఉన్నారని పాస్టర్ ప్రశాంత్ వెల్లడించారు. మట్టల ఆదివారం సందర్భంగా గూడూరు పట్టణంలో క్రైస్తవులు యేసు గీతాలను ఆలపిస్తూ ర్యాలీ నిర్వహించారు. మట్టల ఆదివారం సందర్భంగా గూడూరు పట్టణంలోని పరిశుద్ధ యోహాను పేతురు లూథరన్ ఆధ్వర్యంలో క్రైస్తవ పెద్దలు చిన్నారులు యేసు గీతాలు ఆలపిస్తూ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ 2000 సంవత్సరాల క్రితం లోక రక్షణ కొరకు ఇదే రోజు ఏసుప్రభు వచ్చారని సమస్త మానవాళిని కాపాడుతూ రారాజుగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గూడూరును జిల్లా చేయాలి



**గూడూరు, మార్చి 29, ప్రభాతవార్త :** గూడూరును జిల్లా చేయాలని గత 114 రోజులుగా గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు గూడూరు ప్రజలు తండోపతండాలుగా వచ్చి సంఘీభావం తెలుపుతున్నారని భారత వికాస్ పరిషత్ సౌతిండియా వైస్ ప్రెసిడెంట్ కంకణాల పెంచల నాయుడు పేర్కొన్నారు. సెంట్రల్‌లో బ్యాన్ విధించారని, బ్యాన్‌తీసిన వెంటనే మన గూడూరు జిల్లా అవుతుందన్నారు. గూడూరు జిల్లా కావాలి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యారం వెంకట సుబ్బయ్య మంజులమ్మ, బి.వి. చంద్రశేఖర్, ఉప్పు రాము, ఎల్లసిరి సుబ్బారెడ్డి, చిరంజీవి, అళగర్, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామం లో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టీడీపీ సీనియర్ నా య కులు మట్టం మురళి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నూరు బజార్ సెంటర్‌లో టీడీపీ జెండా ఆవిష్కరిం చా రు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ సీఎం ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. అదే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజల్లో చెరగని ముద్ర వేశార న్నారు. ప్రతి ఒక్కరు పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమంత్ రెడ్డి, పడాల రత్నయ్య, అంకమ్మ, గోవిందు శంకరయ్య, మోనిక, తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ రాజుపాలెంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కొడవలూరు,మార్చి 29 ప్రభాత వార్త :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం సెంటర్లో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు మందిపాటి రమణారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లా డుతూ, తెలుగువారి ఆత్మగౌరవం, అభ్యు న్నతి కోసం పుట్టిన తెలుగుదేశం పార్టీ స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అండగా నిలిచిందన్నారు."సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో అణగారిన, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక గుర్తింపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగువారిని అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరటి మల్లికార్జున్, పాటూరి రమేష్ బాబు, మయూరి సిద్ధార్థ, యోగానంద రెడ్డి, తువ్వర ప్రవీణ్ కుమార్ (ఎస్సీ సెల్ అధ్యక్షుడు), నాశన ప్రసాద్, బండి ప్రవీణ్ కుమార్, కోవూరు తిరుపాల్, కాగుళ్ల దేవ సహాయం, కోవూరు రమేష్, తుమ్మలపెంట వినోద్ కుమార్, సూరి వినోద్ కుమార్, తాత జగదీష్ గౌడ్, ఎస్.కే. కరిముల్లా, వరగాని వెంకటేశ్వర్లు, సూరి నవీన్ కుమార్, సూరి రాఘవ, శ్రీనివాస్ యాదవ్, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

## నా ఇష్టం.. నా భూమి

- పంట కాలువ తవ్వకాలను నిలిపేసిన అధికారులు



**కోట, మార్చి 29 ప్రభాతవార్త** కోట పంచాయతీలోని నీటిపారుదల శాఖ కాలువ గట్టును వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఓ భూస్వామి ఆదివారం జేసీబీతో తవ్వించేశారు. ఈ పంట కాలువ పక్కనే విద్యుత్ కార్యాలయం నుంచి కోటమ్మ గుడికి వెళ్లే రోడ్డు కూడా మ్యాప్‌లో ఉంది. ఈ పంట కాలువ ద్వారా దిగువ ఉన్న కొక్కుపాడు గ్రామంలోని పంట పొలాల్లోకి వర్షాకాలంలో నీళ్లు ప్రవహిస్తాయి. తద్వారా రైతులు పంటలు పండించుకుంటారు. అయితే ఆ భూస్వామి తన పట్టా తన భూమి తన ఇష్టమని, పొలాన్ని చదును చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కాలువ గట్టును అదేవిధంగా ఉంచితే భవిష్యత్‌లో కట్టపైన పూరిగుడిసెల నిర్మాణం జరుగుతాయని చెప్పారు.

**ఏఇ వివరణ** కొక్కుపాడు గ్రామానికి వెళ్లే పంట కాలువ గట్టును ఓ రైతులు జేసీబీ సహాయంతో తవ్వేసి మట్టిని తరలిస్తున్న విషయంపై నీటిపారుదల శాఖ ఏఇ మునిరత్నంను 'ప్రభాతవార్త' వివరణ కోరగా, మట్టి తవ్వకాలను తమ సిబ్బందిని పంపించి నిలిపేశామని చెప్పారు. సర్వే చేసిన అనంతరం కాలువ గట్టు తవ్వినట్లు తేలితే ఆ రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతు తన పొలంలో మట్టిని చదును చేసుకోవాలన్నా తహశీల్దార్ అనుమతి తీసుకోవాల్సి ఉంది. అయితే ఈ రైతు ఎవరి అనుమతి లేకుండానే కాలువ గట్టును తవ్వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఏఎంసీ డైరెక్టర్ని సన్మానించిన కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట మార్చి 29 ప్రభాతవార్త** కావలి ఏఎంసీ డైరెక్టర్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్. సుదీర్ బాబును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కష్టకాలంలో పనిచేయడంతో పాటు ఉత్తమ సేవలు అందిం చినం దుకు గాను సుధీర్ బాబును ఎమ్మెల్యే సన్మాని ంచారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత మాట్లా డుతూ ఈ సన్మానం తనను పార్టీ లో మరింతగా కష్ట పడేలా బాధ్యతను పెంచిందాన్నారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ కన్వీనర్ ఎం. నాగేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జి ఇందూపూరు. రామ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జి యజమానిపై పోలీసులకు ఫిర్యాదు

**కోట, మార్చి 29 ప్రభాతవార్త :** కోట మండలం తిన్నెలపూడి మలుపు వద్ద ఓ లాడ్జి యజమాని తమ స్వార్థం కోసం రాత్రికి రాత్రి ఆర్ అండ్‌బి రహదారిని తవ్వేసి డ్రైనేజి పైపులు అమర్చారు. దీంతో ఆర్ అండ్‌బి ఏఇ మల్లికార్జునావు లాడ్జి యజమానిపై కోట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెందిన రోడ్డును ఎవరి అనుమతి లేకుండా తవ్వేయడంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో లాడ్జి యజమానికి పోలీసులు పిలిచి ఈ నెలాఖరులోగా ఆర్‌అండ్‌బి నిబంధనల ప్రకారం రోడ్డును యధావిధిగా ఉంచాలని కోరడంతో ఆ మేరకు యజమాని కూడా అంగీకరించారు.


**శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానము**

కలవకొండ గ్రామం, చిల్లకూరు మండలం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రకటన నెం. Nil/2026 తేది: 14.03.2028

**సీల్డ్ టెండర్లు – బహిరంగ వేలం ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై దేవస్థానమునము నందు 27.04.2026 నుండి 02.05.2026 వరకు జరుగు బ్రహ్మోత్సవముల సందర్భముగా ఈ క్రింద తెలియజేసిన పనులు ఏర్పాటు చేయుటకు సీల్డ్ టెండర్లు తేది. 06-04-2026 సోమవారం ఉదయం. 11:00గం॥లకు నిర్వహించబడును. టెండర్ షెడ్యూల్ కొరకు ప్రకటన తేది నుండి తేది. 05-04-2026 సాయంత్రం 5-00 గం॥ల వరకు రూ॥ 200/- లు చెల్లించి పై దేవస్థానము నందు పొందవచ్చును. ధరావత్తుతో పాటు టెండర్ షెడ్యూల్ తేది. 06-04-2026 సోమవారం ఉదయం 10-30 ని॥ ల లోపు టెండర్ బాక్సు నందు వేయవలయును. అదే రోజు ఉదయం 11:00 గం॥ లకు దేవాదాయశాఖ అధికారుల సమక్షములో సీల్డ్ టెండర్లు తెరవబడును. ఐటమ్ 2లోని లైసెన్సు హక్కులకు పాటతెగిన వెంటనే హెచ్చుపాట మొత్తమును చెల్లించవలెను. తదుపరి ఆమోదము కొరకు ఉన్నతాధికారులకు పంపబడును.

ఐటమ్ నెం. 1 :

| వ.నెం | వివరములు | ధరావత్తు | కాల పరిమితి |
|---|---|---|---|
| 1 | ప్రింటింగ్ | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |
| 2 | క్లాత్ పందిళ్ళు మరియు హైరర్స్ ఏర్పాటు చేయుట | రూ. 5,000/- | 27.04.2026 నుండి 02.05.2026 వరకు |
| 3. | విద్యుత్ దీపాలంకరణ | రూ. 5,000/- | 27.04.2026 నుండి 02.05.2026 వరకు |
| 4. | పుష్పము పూలమాలలు సప్లయ్ | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |
| 5. | ఫ్లెక్స్ ప్రింటింగ్ & ఫిట్టింగ్ | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |
| 6. | వస్త్రాలు సప్లయ్ | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |
| 7. | ఫల సరుకులు సప్లయ్ | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |

ఐటమ్ నెం. 2 :

| వ.నెం | వివరములు | ధరావత్తు | కాల పరిమితి |
|---|---|---|---|
| 1. | టెంకాయలు, పూజాద్రవ్యములు విక్రయించు హక్కు | రూ. 10000/- | తేది: 30-04-2027 (అనగా 1 సం॥ పాటు) |
| 2. | పార్కింగ్ టోల్ గేట్లు | రూ. 5,000/- | బ్రహ్మోత్సవముల సందర్భముగా |

పై లైసెన్స్ హక్కుల పూర్తి వివరముల కొరకు పాట సమయములో గాని ముందుగా గాని పై దేవస్థాన కార్యలయము నందు తెలుసుకొనవచ్చును.

సం/- వి.రవిక్రిష్ణ కార్యనిర్వహణాధికారి

సెల్: 7981294396


## ఇస్కాన్ సిటీ టు లేఔట్ ను పరిశీలించిన సిపిఐ నాయకులు



**పొదలకూరు, మార్చి 29, ప్రభాతవార్త** మండలం మరపురు గ్రామ సమీపంలో ఉన్న ఇస్కాన్ సిటీ టు లేఅవుట్‌ను సిపిఐ నాయకులు ఆదివారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి లీలామోహన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు వై.ఆదినారాయణ మాట్లాడుతూ ఇస్కాన్ సిటీ టు లేఅవుట్‌కి ఆనుకొని ఉన్న మరుపూరు గ్రామానికి సంబంధించిన రెండు సర్వే నెంబర్లలో గుంట పోరంబోకు మేత పోరంబోకు సంబంధించిన ఎనిమిది ఎకరాల 40 సెంట్లు లేఔట్ యాజమాన్యం ఆక్రమించుకుందని పొదలకూరు ఎమ్మార్వో నిర్ధారించినప్పటికీ లే అవుట్ యాజమాన్యం ఏమాత్రం జంకు బొంకు లేకుండా ప్రభుత్వ స్థలాన్ని విడిపించకుండా తాను లేఔట్ లో కలిపేసుకోవడం ఆశ్చర్యకరంగా ఉందని దీనిపైన గ్రామస్తులు అనేక మార్లు ఆ యాజమాన్యాన్ని కలిసిన సమాధానం లేదని అన్నారు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ని కలవగా ఆయన పొదలకూరు తాసిల్దార్‌ని పంపించారు. తాసిల్దారు 8 ఎకరాల 40 సెంట్లు ప్రభుత్వ స్థలమని దీన్ని మీ లేఔట్ నుంచి విడుదల చేయాలని విజ్ఞప్తి చేసిన యాజమాన్యం పెడచెవిన పెట్టిందని, ఇది మరుపూరు గ్రామంలో ఉన్న మూగజీవాలు మేతమేయడానికి నీరు తాగడానికి ఉపయోగించుకుంటున్న స్థలం అని, దాదాపు 60 కోట్ల విలువ చేసే స్థలాన్ని లేఔట్ యాజమాన్యం అక్రమంగా ఆక్రమించడం దాన్ని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు మిన్న కొండ పోవడం చూస్తుంటే దీని వెనక ఎంత పెద్ద స్థాయిలో లాబీయింగ్ జరిగిందో అర్థమవుతుందని ఆ ప్రభుత్వ స్థలాన్ని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రెవెన్యూ అధికారులను పంపించి ఎంక్వయిరీ చేయించి ఆ స్థలాన్ని యాజమాన్యం నుంచి విడిపించి మరుపూరు గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐగా విజ్ఞప్తి చేసారు. లేఅవుట్ యాజమాన్యం ఇప్పటికైనా మంచి మనసుతో ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పి ఆ గ్రామానికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చల్లా నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దండు శేషయ్య, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రాజగోపాల్, లక్ష్మయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వి సేవలు అభినందనీయం



**కోట, మార్చి 29 ప్రభాతవార్త :** ఆర్‌వి ఫౌండేషన్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కోట ఎస్ఐ పవన్‌కుమార్ అన్నారు. ఆదివారం కోట టాక్సీ స్టాండ్ వద్ద ఆర్‌వి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ పవన్‌కుమార్ రపారంభిం చారు. ముందుగా ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌వి ఫౌండేషన్ వేసవి కాలంలో ఓ మంచి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. వ్యాపార కూడలి ప్రాంతమైన కోటకు వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. దాహార్తి తీర్చుకోవడానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ ఎంబేటి వెంకటకృష్ణయ్య, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్‌లో ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం



**నెల్లూరు రూరల్,మార్చి 29 ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు, టీడీపీ నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు బీద రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. పార్టీ స్థాపన నుండి సేవలందిస్తున్న సీనియర్ నాయకులను సత్కరించి, వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రసంగించిన బీద రవిచంద్ర, కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీకి బలమని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని గుర్తుచేశారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని తెలిపారు. పార్టీ స్థాపన తర్వాత తక్కువ కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చిన ఎన్టీఆర్ నాయకత్వాన్ని కొనియాడారు. సామాన్య ప్రజలను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన మహానేతగా ఎన్టీఆర్‌ను అభివర్ణించారు. అలాగే ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్ సేవలను ప్రశంసించారు. కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన వివిధ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్యం




**వెంకటాచలం మార్చి 29 ప్రభాతవార్త :** క్రీడల వల్ల మానసిక ఆరోగ్యం,, శారీరిక సామర్థం, పెరుగుతుందని, కోవూరు శాసన సభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చెముడు గుంట వద్ద ఉన్న ఆంధ్ర క్రికెట్ చార్టెడ్ అకౌంటెంట్, ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్, మధ్య రాష్ట్రంలో ఉన్న రెండు డిపార్ట్మెంట్లు నెల్లూరులో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో 20 టీములు పాల్గొన్నారు. చివరకు నెల్లూరు విజయవాడ మధ్య జరిగిన పోరులో విజయవాడ జట్టు విజయం సాధించారు. విజయం సాధించిన జట్టుకు, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు రూరల్ టిడిపి ఇన్చార్జ్ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేతుల మీదుగా కప్పులు మెమొంటోళ్లు గోల్డ్ మెడలు అందజేశారు. అనంతరం చాట్ అకౌంట్ నెల్లూరు అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో ఉన్న చార్టెడ్ అకౌంట్ టీంలు కలిసి నెల్లూరు వేదికగా క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఏడాది ఇలాగే నెల్లూరులో జరుపుకుంటామన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోగోలులో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**బిట్రగుంట మార్చి 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల టిడిపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.నాగేశ్వర రావు,ఎల్ సుదీర్ బాబు, నాగులవరం ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు చిలకపాటి వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

## పార్టీ ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తాం : టిడిపి నేతలు



**కొడవలూరు,మార్చి 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివా సరావు ఆదేశాల మేరకు, స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపన లక్ష్యాలు, తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.ఎన్ శేఖర్ రెడ్డి, కొడవలూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ జిలాని భాష, సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, మండల సోషల్ మీడియా కన్వీనర్ కోవూరువెంకీ,మైనార్టీనాయకులు షేక్ బాషి,నక్క రమణయ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్బావ దినోత్సవం



**మనుబోలు మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనుబోలులోని వీర భద్ర స్వామిగుడి ఆవరణంలో మరియు బైపాస్ కూడలి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కేకున్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపినాయకులు మాట్లాడుతు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు 1982 లో ఎన్టిరామారాలు తెలుగుదేశం పార్టీని స్దాపించా న్నారు. పేదల సంక్షేమం కోసం టిడిపి పాటుపడుతుం దన్నా పచ్చిపాలరామిరెడ్డి ,సాని వెంకటరమణయ్య, దండు చంద్రశేఖర్‌రెడ్డి, శివుడు రాజాగౌడ్, మారంరెడ్డి రమణారెడ్డి, రాయపాటి కిరణ్,కలికి రమేష్‌రెడ్డి, జితేంద్రగౌడ్, వినలీరెడ్డి, చల్లగిరి ప్రసాద్, బండి కట్టు రవీంద్ర, సురేష్,చింతల వెంకటేశ్వర్లు, పుట్టా మస్తాన్ శ్రీనివాసులు గౌడ్, చిట్టిబాబు తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, మార్చి 29 పభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలనుచ తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదివారం ఆమె ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు, బాలింతలకు, గర్భవతులకు సకాలంలో అందించేలా చొరవ తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా కేంద్రాల పరిసరాలను మరింత ఆకర్షణీ యంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎంపీపీ టి. పార్వతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఐసీడీఎస్ సీడీపీవో శారద, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ అమరావతి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, యాకసిరి వెంకటరమణమ్మ, బాల రవి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



కోవూరు, మార్చి 29 పభాతవార్త : కోవూరులోని పలు ప్రధాన చర్చిల ఆధ్వర్యంలో ఆదివారం మట్టల ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు మట్టలు చేబూని కోవూరు పుర వీధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం



**ఇందుకూరుపేట, మార్చి 29, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలం నిడుముసలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ కూడలిలో పార్టీ పతాకాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ గ్రామ నాయకులు చర్మన సురేష్‌రెడ్డి మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ గత నాలుగు దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిందని కొనియాడారు. పేదరికాన్ని పారద్రోలేందుకు ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారని, ఆయన ఆశయ సాధన కోసమే నేటికి పార్టీ కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల్లో నిడుముసలి సహకార బ్యాంకు చైర్మన్ చైర్మన్ వినీల్ రెడ్డి, ప్రముఖ టీడీపీ నాయకులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లు నాగరాజు, నాయకులు దశరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బంగ్లా సుధాకర్ గౌడ్, విడవలూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిన్నెలపూడిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**కోట, మార్చి 29 ప్రభాతవార్త** కోట మండలం తిన్నెలపూడి గ్రామంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ 44వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు గండవరం సుస్మారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారంలోకి వచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు మరింత దగ్గరయ్యారని చెప్పారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సైదాపురం, మార్చి 29, ప్రభాతవార్త** తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సైదాపురం మండలంలో గ్రామగ్రామాన పార్టీనాయకులు, కార్యకర్తలు పండుగ వాతావరణంలో ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, పార్టీ జెండాను ఆవిష్కరిస్తూ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల కేంద్రమైన సైదాపురంలో పార్టీ నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదే విధంగా చాగణం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలల వేసి నివా ళుల ర్పించారు. నాయకులు కందాటి దయాకర్‌రెడ్డి, బద్వేలు జనార్ధన్‌రెడ్డి, కందాటి జయరాఘవరెడ్డి, కందాటి రాఘవేంద్రరెడ్డి, మల్లి సిద్దయ్య, మంకు సుబ్బరామయ్య, కావేటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## వెంగారెడ్డిపాలెం టిడిపి ఆవిర్బావ దినోత్సవం



**సంగం మార్చి 29 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో టిడిపి నాయకులు,గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి నేతృత్వంలో టిడిపి ఆవిర్బావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ప్రసాద్‌రెడ్డి మొదట జెండా ఎగురవేశారు. కేకున్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా టిడిపినాయకులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల పాలిట వరప్రదాయిని సీఎం సహాయనిధి : మంత్రి నారాయణ

- ఒకే రోజు 59 మందికి ఆర్థిక ఊరట - 39,87,541 రూపాయల చెక్కులను అందజేసిన మంత్రి
- 20 నెలల్లో 384 మందికి 3.72 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-వైద్యం** అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా మారిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సీఎంఆర్‌ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు నగరంలోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్‌ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరగింది. 59 మంది లబ్దిదారులకు 39,87,541 విలువైన చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. చెక్కులు అందుకొన్న వారిలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వద్ద 17 ఏళ్లుగా పని చేస్తున్న వాచ్‌మెన్ శ్రీనివాసులు కూడా ఉండటం మంత్రి మంచి తనానికి నిదర్శనమని టీడీపీ నేతలు ప్రశంసించారు. సిటీ నియోజకవర్గంలో ఇరవై నెలల్లో 384 మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కల్పించి 3,72,81,092 నిధులను మంజూరు చేయించి కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, నగర పార్టీఅధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, ప్రెసిడెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## 13 వవార్డులో టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని 13 వవార్డులో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు ,కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, టిడిపి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. . నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు పంపిణి చేశారు. తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ దివంగత నేత నందమూరి తారకరామారావు అడుగు జాడలలో నడుస్తు పార్టీని ముందుకు తీసుకొని వెళుతున్నారని అన్నారు. కోవూరు శాసనసబ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలుగుదేశం పార్టీని నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరు దయాకర్‌రెడ్డి, నెల్లూరు చంద్రశేఖర్‌రెడ్డి,రాజేష్ జొన్నవాడ దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు మెంబర్ తిరివీధి రాధాకృష్ణయ్య,టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నారెడ్డిపాళెంలో ఘనంగా టిడిపి 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**సంగం మార్చి 29 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో టిడిపి 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు జెండాను ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు ఈకార్యక్రమంలో టిడిపినాయకులు మెట్టు విజయకృష్ణారెడ్డి, దువ్వూరు సొసైటీ చైర్మన్ బండా హరికిషోర్‌రెడ్డి, సంగం మండలం ఎస్‌సి సెల్ అధ్యక్షులు చింతల నాని తేజ, సంగం మండలం రైతు విభాగం ప్రధానం కార్యదర్శి చవలి రమేష్‌యాదవ్, అన్నారెడ్డిపాళెం స్కూల్ చైర్మన్, వినయ్‌బాబు, దొడ్ల సుందరరామిరెడ్డి, చరణ్, తిరుమలేష్, ప్రసాద్,మురళీ, మోహన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ఘనంగా టిడిపి 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు ధన్యవాదాలు తెలిపిన రామనాయుడు



**సంగం మార్చి 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో టిడిపి 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యాక్షులు ఎంవి శేషయ్య,క్లష్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు ముందు జెండాను ఎగుర వేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్బంగా రామానాయుడు మాట్లాడుతు కోవూరు శాసనసబ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 43 సంవత్సరాల టిడిపినాయకులు,కార్యకర్తల కల నెరవేర్చారని అన్నారు. గత సంవత్సరం బుచ్చిలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తానని చెప్పి మాట నిలుపుకున్నారని ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు చెంబేటి ప్రసాద్, నియోజకవర్గ దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, మైనార్టీనాయకులు తదతరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పథకాలు నేటికీ అజరామరాలు



**కోవూరు, మార్చి 29 పభాతవార్త :** టీడీపీ పార్టీ స్థాపనతోనే తెలుగు జాతికి గుర్తింపు వచ్చిందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత ఎన్టీ రామారావు పార్టీ ఏర్పాటు చేసిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయి ఉన్నాయన్నారు. పింఛన్ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ఆయనే అన్నారు. గతంలో కేవలం కొంతమందికే పరిమిత మైన రాజకీయాలు ఎన్టీఆర్ పార్టీ ఏర్పాటు చేసినప్పటి నుంచి అందరికీ అవకాశాలు దక్కాయన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వారు దివంగత నేత ఎన్టీఆర్ అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరగడం, వీటితో పాటు ఆ మహనీయుని కాంస్య విగ్రహానికి బుచ్చిలో శంకుస్థాపన చేయడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అంతకుముందు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చెంబేటి పెంచలయ్య, జెట్టి మదన్‌రెడ్డి, రమేష్ యాదవ్, శ్రీనివాసులు నాయుడు, సుగుణమ్మ, భగవాన్, యాకసిరి సాయి, నరసింహారావు, మహమ్మద్, తదితరులు ఉన్నారు.

## టిడిపి ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా డాక్టర్ ప్రభాకర్ నాయకుడుకు సత్కారం



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్బావ దినో త్సవం సందర్భం గా ఆదివారం స్థానిక 12వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ దా వులూరు దేవకు మార్, వార్డు అధ్యక్షురాలు పరుసు సృజన ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు నిర్వహించి పార్టీ జెండాను ఎగురవేశారు. సీనియర్ టిడిపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడును శాలువాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకోవడం జరి గింది. అనంతరం ప్రభాకర్‌నాయుడు, వార్డు టిడిపి నేతలు మాట్లాడుతూ పద్మశ్రీ, నటరత్న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంత పార్టీని స్థాపించి ఉమ్మడి ఏపిలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి పేద, బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రధాన కార్యదర్శి జలదంకి కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కోటలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**కోట, మార్చి 29 ప్రభాతవార్త** కోటలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికిపూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జలీల్ అహ్మద్ కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ నేపథ్యంలో జలీల్ అహ్మద్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలలకే ఎన్టీ రామారావు అధికారం చేపట్టి చరిత్ర సృష్టించారని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ ఏర్పాటు చేసి కిలో బియ్యం రూ.2కే అందించారని పేర్కొన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు కల్పించారని చెప్పారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా టిడిపిని సీఎం చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. చంద్రబాబు సంక్షేమ పథకాలను అమలు చేస్తుండగా, పార్టీని సాంకేతికపరంగా మరింత బలోపేతం చేస్తూ మంత్రి లోకేష్ ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. అదేవిధంగా విద్యానగర్‌లో టిడిపి నాయకులు వాకా విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కేశవరంలో చిట్టేడు సొసైటీ అధ్యక్షులు చాపల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆ కార్యక్రమంలో కోటేశ్వరరావు పాల్గొన్నారు. నెల్లూరుపల్లి కొత్తపాలెంలో నెల్లూరు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కోటలో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు మోహన్‌రెడ్డి, కొత్తపాలెం సొసైటీ అధ్యక్షుడు ఉచ్చూరు రవీంద్రనాథ్‌రెడ్డి, పాదర్తి కోటేశ్వరరెడ్డి, మహిళా నాయకురాలు గండవరం సుష్మారెడ్డి, సుహాసిని, పోలమ్మ, మధు యాదవ్, షంషుద్దీన్, సురేష్, వెంకటకృష్ణారెడ్డి, సురేంద్రరెడ్డి, రమేష్, నేదురుమల్లి హరిప్రసాద్‌రెడ్డి, చాపల శ్రీనివాసులు, కేశవరం కోటి, ఎస్సీ సెల్ నాయకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు బోర్డు స్కూల్ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా

### పాఠశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్



**బిట్రగుంట మార్చి 29 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని పురాతన బోర్డు స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ మువ్వా రామలింగం చెప్పారు. బోగోలు లోని బోర్డు స్కూల్ ఏర్పాటు అయి వంద సంవత్సరాలు పూర్తయి శతాబ్ది వేడుకల సందర్భంగా ఆదివారం స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాట్లాడుతూ స్వర్గీయ అమర చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలైన బచ్చు కృష్ణ కుమార్ సంధ్య దంపతులు కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినంద నీయమన్నారు. గ్రామస్తులంతా కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే అమరా చారిటబుల్ ట్రస్ట్ చేపట్టే ఈ మహత్తరమైన కార్యక్రమానికి తన వంతు కృషిగా ఒకటవ తరగతి నుండి ఇంటర్ వరకు బాలికలకు ప్రత్యేక పాఠశాలగా దీనికి అనుమతులు తమ పరిధిలో మంజూరు చేయిస్తామన్నారు. కుల మత భేదాలు లేకుండా అందరూ విద్యనభ్యసించే దేవాలయం లాంటి విద్యాలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ట్రస్టు తీసుకున్న నిర్ణయం తనకెంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. విద్య, ఆరోగ్యం వంటి ప్రధాన అంశాలకు చారిటబుల్ ట్రస్ట్ ఖర్చు చేయడం కొద్ది మందికే సాధ్యం అవుతుంది అన్నారు. అటువంటి పుణ్య దంపతులు ఈ ప్రాంతంలో మీకు దొరకడం అదృష్టం గా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. స్వర్గీయ అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ మాట్లాడుతూ బోర్డు స్కూల్లో తాను చిన్నప్పుడు చదువుకున్నానని, గ్రామానికి చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ పాఠశాల అభివృద్ధికి తమ ట్రస్ట్ తరఫున కోటి రూపాయలు విరాళంగా అందజేయనున్నారు. అయితే గ్రామస్తులు సమిష్టిగా నిర్ణయం తీసుకుంటే సముచితంగా ఉంటుందనే భావనతో వంద సంవత్సరాలు పాఠశాల ఏర్పాటు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులను కూడా ఆహ్వానించి వారి అభిప్రాయాలు కోరుతున్నానని సభాముఖంగా విజ్ఞప్తి చేశారు. ఒక పండుగ వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు అంతా కలిసి తమ చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తు చేసు కొన్నారు..అనంతరం సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో, కావలి ఉప విద్యా శాఖధికారి హరిప్రసాద్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు జయమ్మ, నరసింహారావు లు, విశ్వనాధరావు పేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కృష్ణచైతన్య ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్‌టెక్నాలజీ 18వ వార్షికోతవ వేడుకలు



**నెల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త-** విద్య ఆదివారం కృష్ణచైతన్య ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల 18వ వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఆర్ వి.కృష్ణారెడ్డి , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వల గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌వి కృష్ణారెడ్డి మాట్లాడుతు తమ విదా సంస్థల వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలుసాధిస్తూ గత అనేక సంవత్సరాలుగా అనేక ఎన్ఎంసి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించం మిక్కిలి సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఈ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. కృష్ణచైతన్యడిగ్రీ కళాశాలను స్థాపించిన నాటినుండి విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమంగా నిలవటం , ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించి అభివృద్ధి చెందటం తమకెంతో గర్వకారణమన్నారు. ఇటీవల కాలంలోనే డిగ్రీ,పిజీకళాశాలలక నాక్ అక్రిడేషన్ దక్కటంతోపాటూ అటానమస్ హోదా దక్కటం జిల్లాకే గర్వకారణమన్నారు. అత్యంత తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యాభోధనను అందిస్తూ యూనివర్శిటీ స్థాయిలో మెదటి ర్యాంకులు సాధించటం అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. కాగా ముఖ్యఅతిధులను కళాశాల సిబ్బంది శాలువాలు కప్పి, ఘజమాలలతో ఘణంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.జ్యోతి, ప్రిన్సిపాల్ ప్రసాద్, రామాంజనేయులు, బి.సుధారాణి, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాళివాహనంపైన కోదండరాముడు



**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త** మండలకేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని కొనేటిమిట్టలోని సీతాలక్ష్మణసమేతుడైన కోదండరామసా ్వమి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం యాళివాహనంపై స్వామి వారి ఉత్సవం కన్నులపండుగగా జరిగింది. స్వామి వారు గ్రామోత్సవంలో యాళివాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని గజమాలలతో అలంకరించారు. భక్తులు స్వామి వారిని చూసి పరవశించారు. ఆలయవ్యవస్థాప ధర్మకర్త దోడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి, బెజవాడ శ్రీనాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన అమర



**కావలి, మార్చి 29 ప్రభాతవార్త :** టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బృందావన హౌసింగ్ కాలనీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్టారెడ్డిని ఘనంగా సత్కరించి తన అభిమానాన్ని చాటుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే అమరని ఆప్యాయంగా పలకరించారు.

## ప్రశాంతమ్మ ఎమ్మెల్యే గా ఎన్‌టిఆర్ విగ్రహానికి శంకుస్థాపన చేశారు

### మంత్రిగా ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించండి





**బుచ్చి మార్చి 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో టిడిపి పార్టీ 44 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మొదట వవ్వేరు బ్యాంకు వద్ద కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్దాపన చేశారు. అనంతరం కెవిఆర్ కళ్యాణ మండపంలో జరిగిన సభలో సీనియర్ నాయకులను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు మా ట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలుగా ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు శంకు స్థాపన చేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మంత్రిగా ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించాలని వారు కాంక్షించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు కార్కకర్తల కృషి వల్లనే 54 వేల ఓట్ల మెజార్టీతో గెలిచానని అన్నారు. టిడిపి పార్టీ అభ్యున్నతికోసం కృషి చేసే ప్రతి టిడిపినాయకుడుకి, ప్రతి కార్యకర్తకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ఏ కార్యకర్తకు అన్యాయం జరగదని అన్నారు. వారసత్వం అంటే ఆస్థులు పంచుకోవడం కాదు ,తాత ,తండ్రుల ఆశయాలు సాధించడమేనని యువనేత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ నిరూపించారని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పార్టీని స్దాపించిన మహనీయుడు దివంగత నేత ఎన్‌టిఆర్ అని ఆమె కొనియా డారు. ఎన్‌టిఆర్ ఆశయాలకు అణుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీని అభి వృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆమె కొనియాడారు. 5 మంది ఉండే కుటుంబంలోనే చిన్నచిన్న మన స్పర్దలు వస్తుంటాయి. ఇది పెద్ద టిడిపి పార్టీలో చిన్నచిన్న పొంపొట్లు జరుగుతుంటాయి వాటన్నింటిని సర్దు బాటు చేసుకొని వెళతామని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు అని ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో భాగంగ నాయకులు,కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్ర మం లో సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి,వంశీకృష్ణారెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి,జిల్లా పార్ల మెంటరీ ఉపాధ్యాక్షులు ఎంవి శేషయ్య, జొన్నవాడ దేవస్దానం చైర్మన్ అశోక్‌రెడ్డి ,జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి , నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా,క్లష్టర్ ఇంచార్జి రామానాయుడు, గొంవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి , టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు బెజవాద జగదీష్, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ రాచూరుసత్యనారాయణ, బొర్రు రాము,తాళ్ళ వైష్టవి,తాళ్ళ నరసింహస్వామి,దొడ్లకోదండ రామిరెడ్డి,వల్లపు దశరద్‌కుమార్, రేబాల నా యకులు బి.మురళీ, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, మైనార్టీ నాయకురాలు షేక్ షర్వీనా, షేక్ షబ్బీర్, మైనార్టీనాయకులు పఠాన్ మహబూబాషా దామరమడుగు నాయ కులు శేషయ్య, సీనియర్ నాయకులు బొమ్మా సుబ్బారెడ్డి, షేక్,బషీర్‌భాయి, కొడవలూరు నాయకులు శేఖర్‌రెడ్డి, చెంబేటి ప్రసాద్ ,వల్లూరు శ్రీనివాసులు ,రాజేష్ పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## అభివృద్ధికి చిరునామా కూటమి ప్రభుత్వ పాలన



**కోవూరు మార్చి 29, ప్రభాతవార్త** 20 నెలల కూటమి పాలనలో గ్రామాభివృద్ధికి 2 కోట్ల 78 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేశాం రైతులు ఎదుర్కొంటున్న ధాన్యం విక్రయ సమస్యపై స్పందించిన సీఎం చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు. రేపు కోవూరు నియోజకవర్గంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల కేంద్రాలను సందర్శించనున్న మంత్రి నాదెండ్ల మనోహర్. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నాటి అన్న ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబాబు లోకేష్ వరకు పేద లకు అండగా నిలవడమే తెలుగుదేశం పార్టీ విధానం అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన సందర్భంగా కోవూరు మండలంలోని వేగూరు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలుగుదేశం పార్టీఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కార్య కర్తల సమక్షంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహ కారంతో ఎంపీ లాడ్స్ నిధులు 46 లక్షలతో స్మశానవాటిక ఆధునికీకరణ, 20 లక్షల రూపాయలు తో నిర్మించిన డ్రైన్లను ప్రారంభోత్సవం మరో 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు ఆమె శంకుస్థాపన చేశారు.

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ 20 నెలల కాలంలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు తీస్తున్నాయని కోవూరు ఎమ్మెల్యే కొనియాడారు. చంద్రబాబు ప్రజా రంజక పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కేవలం వేగూరు పంచాయతీ పరిధిలోనే సుమారు 2 కోట్ల 78 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన పనుల వివరాలను వెల్లడిస్తూ.. ఎంపీ లాడ్స్ నిధులు 46 లక్షలతో హిందూ స్మశానవాటిక ఆధునికీకరణ (కాంపౌండ్ వాల్, వెయిటింగ్ హాల్, కంబషన్ హాల్), మండల పరిషత్ నిధులు 9 లక్షలతో ముస్లిం స్మశానవాటిక అభివృద్ధి పనులు వేగంగా జరుగు తున్నాయని తెలిపారు. విద్య, శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అంగన్వాడీ కేంద్రాలు, మెయిన్ స్కూల్ ప్రహరీ గోడల నిర్మాణానికి నిధులు కేటాయించామని వేగూరు కండ్రిగలో 15 లక్షలతో నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా సీతారాంపురం, పల్లిపాలెం, బీసీ కాలనీ, రామాపురం తదితర ప్రాంతాల్లో సుమారు 35 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 1కోటి 20 లక్షలతో ఇంటింటికీ మంచినీరు, ఇరిగేషన్ శాఖ ద్వారా రూ. 37 లక్షల 50 వేలతో పెన్నా నది కట్టల పటిష్ఠం, కాలువల పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాల అమలులో భాగంగా వేగూరు గ్రామంలోని 10 మంది అనారోగ్య బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 6 లక్షల 18 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచామన్నారు. రైతుల పక్షపాతిగా పేరుగాంచిన ముఖ్యమంత్రి, కోవూరు నియోజకవర్గ రైతాంగం ధాన్యం సేకరణలో పడుతున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించారని ఆమె గుర్తుచేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని స్వయంగా క్షేత్రస్థాయికి పంపిస్తున్నారని రేపు మంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కలెక్టర్‌తో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. రైతులు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.